



విత్తనాలు వేస్తున్న సాగుదారులు

సాగు భూమిలో విత్తనం వేసిన పేదలు

అభ్యంతరం తెలిపిన రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం

ప్రాణాలైనా వదులుకుంటాం.. భూములు వదలం : పేదలు

సాగులో ఉన్న పేదలకు అసైన్మెంట్ చేయాలి : వ్యకాసం

ప్రజాశక్తి రొద్దం

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు సాగు చేసుకుంటున్న భూములలో భూముల సాధన కమిటీ సమక్షంలో 4 ట్రాక్టర్లతో దుక్కి దున్ని రాగులు, ఉలవలు వేస్తున్నారు. అయితే ఆదివారం విషయం తెలుసుకున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు భూమి వద్దకు వెళ్లి వ్యవసాయ పనులు ఆపాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న అధికారులతో మాట్లాడారు. దశాబ్దాల తరబడి పేదలు సాగులో ఉన్నారనిపనులు ఎందుకు ఆపాలని ప్రశ్నించారు. ఈ భూములపై హక్కు ఉన్న పేదలకు కాదని ఎవ్వరికి కట్టబెట్టడానికి పూనుకున్నారని నిలదీశారు. అధికారులను, పాలకులను మభ్య పెట్టి సహజ సంపద రూపంలో కోట్ల రూపాయలు దొంగలిస్తున్న వారిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. సాగుభూములను పేదలకు అధికారులు అసైన్మెంట్ చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ పేదల అభివృద్ధి ముసుగులో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు దురాక్రమణకు పాల్పడుతున్న టింబక్ట్ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రోడ్లు, స్కూల్స్ అభివృద్ధి చేశామని తప్పుడు ప్రచారం చేస్తూ లక్షలాది రూపాయలు అవినీతి చేస్తున్న టింబక్ట్‌పై నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సాగుదారులైన పేదలు మాట్లాడుతూ తమకు ఈ భూమి తప్ప వేరే దిక్కులేదన్నారు. తమకు పట్టాలు ఇవ్వాలని కోరారు. తమకు భూములు దక్కేవరకు పోరాటం ఆగదని, తమ ప్రాణాలైనా వదులు కుంటాం తప్ప భూములు వదలమని తెగేసి చెప్పారు. తమ గ్రామాల్లోకి వచ్చిన టింబక్ట్ ఈ రోజు తమ భూములకు అడ్డురావడం మంచిది కాదని ఆసంస్థ తన వైఖరి మార్చుకోక పోతే తామే టింబక్ట్‌ను గ్రామాల్లోకి రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రంగప్ప, నిరుపేద సాగుదారులు అనిత, రామాంజనమ్మ, నరసింహప్ప, బాలు, సుబ్రహ్మణ్యంతో పాటు వందమంది సాగుదారులు పాల్గొన్నారు.



సాగుదారులు, నాయకులతో మాట్లాడుతున్న అధికారులు

వినాయకుడికీ తప్పని నీటి కష్టాలు



నీరు లేక ఎండిపోయిన కాలువ

వర్షాభావంతో నిమజ్జనంపై తర్జనభర్జన

కరువు సమయంలో కనిపించని పండుగ సందడి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

గడిచిన రెండేళ్లుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో మంచి వర్షాలొచ్చాయి. గతేడాది అయితే వినాయక చవితి పండుగ సమయంలో ఎడతెరిపిలేని వర్షాలు పడ్డాయి. దీంతో నిమజ్జనానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా సాగింది.కాని ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉమ్మడి జిల్లాలో నెలకొన్నాయి. దీంతో పండుగ తరువాత వినాయక విగ్రహాల నిమజ్జనం ఎక్కడా చేయలన్న దానిపై తర్జనభర్జనలు సాగుతున్నాయి. అనంతపురం నగరంలో వినాయక విగ్రహాల ఏర్పాటు ఏటా పెద్ద ఎత్తున జరుగుతుంది. సుమారు 300లకుపైగానే ఉంటాయి. ఏటా మిడ్‌పెన్నార్ దక్షిణ కాలువకు నీరొస్తే నగర సమీపంలోని ఈ కాలువలో విగ్రహాల నిమజ్జనం చేసేవారు. కాని ఈసారి ఇప్పటికీ మిడ్‌పెన్నార్ దక్షిణ కాలువకు నీరు రాలేదు. దీంతో ఎక్కడ విగ్రహాలు నిమజ్జనం చేసే ఏర్పాట్లు చేయాలని అటు నిర్వాహకులు, అధికారులు తర్జనభర్జనలోనున్నారు. దగ్గరలోనున్న శింగనమల చెరువులో నీరున్నప్పటికీ అంతక మునుపు ఏడాది ఇక్కడ విగ్రహాలను నిమజ్జనం చేయడం ద్వారా చేపలు పెద్దఎత్తున చనిపోయాయి. దీంతో అక్కడ కాకుండా మరోచోట ఎక్కడన్నది ఆలోచిస్తున్నారు. ఇది అనంతపురం నగర పరిస్థితి. చాలా చోట్ల గతేడాది వర్షాలకు ఎక్కడైనా చిన్నపాటి నీరుంటే అక్కడ చేసేందుకు సిద్ధమవుతున్నారు. లేనిచోట ఇబ్బందులు తప్పేలా లేవు.

వీధుల్లోనే సందడి

వినాయ చవితి వచ్చిందంటే ప్రధాన వీధుల్లో విగ్రహాలను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారుతోంది. ఇది పట్టణాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించింది. కొంత మంది యువకులు సంఘాలుగా ఏర్పడి విగ్రహాల ఏర్పాటు చేస్తున్నారు. అది ఈసారి కూడా ఉమ్మడి జిల్లాలో పెద్దఎత్తునే సాగుతున్నాయి. దీంతో ఆయా వీధుల్లో పండుగ సందడి కనిపిస్తోంది. సోమవారం వినాయక చవితి కావడడంతో విగ్రహాలను ఆదివారం పెద్దఎత్తున పట్టణాల నుంచి తీసుకెళ్లారు. దీంతో విగ్రహాలు తరలించే క్రమంలో ప్రధాన రహదారులు కిటకిటలాడాయి. ఈసారి విగ్రహాల ధరలూ ఆకాశాన్ని అంటుతున్నాయి. విగ్రహాల తయారీకి వాడే ముడిసరుకు ధరలు పెరగడంతో వాటి ధరలను పెంచేశారు. అయినా యువకులు ఉత్సహంతో కొని విగ్రహాల ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల మూడు రోజులకు నిమజ్జనం చేయగా మరికొన్ని చోట్ల ఐదు రోజులకు నిమజ్జనం చేస్తారు.

ఇళ్లలో కానరాని సందడి

ఇళ్లలోకెళ్లే సరికి ఆ సందడి కనిపించడం లేదు. వర్షాభావంతో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు కూడా వీల్లేకుండా ఉంది. ఇప్పటికీ యాభై శాతం మేర సాగవలేదు. ఇటువంటి పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితులు అంత అనుకూలంగా లేవు. పైగా నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అన్ని రకాల ధరలు కిలో రూ.200లకు చేరువలోనున్నాయి. చక్కెర కిలో రూ.45 ఉండగా, శనగబ్యాళ్లు కిలో రూ.150కిపైగా ఉంది. కంది బ్యాళ్లు కిలో రూ.200 వరకు ఉంది.ఉద్దిబ్యాళ్లది అదే పరిస్థితి. నూనె రూ.150కి దగ్గరుంది. ఇలా అన్ని రకాల నిత్యావసర ధరలు ఎక్కువగా ఉండటంతో పిండివంటలు చేసుకునేందుకు వెనుకాడుతున్నారు. ఇలా ఇళ్లలో అంతటి సందడి మాత్రం ఎక్కడా కనిపించడం లేదు.



అమ్మకానికి ఉంచిన వినాయకుడి ప్రతిమలు

పండుగ రోజుల్లో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

వినాయక చవితి పండగ సందర్భంగా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా, ఆనందంగా నిర్వహించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి ఏర్పాట్ల వద్ద ఉత్సవ కమిటీ వారు నియమ నిబంధనలు తప్పకుండా పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పోలీసులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. వినాయక ఏర్పాట్ల సభ స్థలాల వద్ద మండపాలు ఏర్పాట్లలో కమిటీ వారు నిబంధనలు తప్పకుండా అమలు చేసే విధంగా చూడాలన్నారు. వినాయక చవితి రోజు నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా జిల్లా ప్రజలందరూ సహకరించాలని ఎస్పీ కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

అన్ని వర్గాలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు సిఎం జగన్ చేస్తున్న కృషి మరువలేనిదని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పదో వార్డు టిడిపి ఇన్‌ఛార్జి కృష్ణాపురం జమీర్ ఆదివారం వైసిపిలో చేరారు. తొలుత తేరు బజార్ నుంచి జమీర్‌తో పాటు అనుచర వర్గం, మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు కళాజ్యోతి సర్కిల్ మీదుగా జామియా మసీదు వరకు ర్యాలీ నిర్వహించారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డితో పాటు సభా స్థలికి చేరుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్ణాపురం జమీర్‌కు నా సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. సిఎం జగన్ నిరుపేదల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, మరోమారు వైసిపిని ఆదరించాలని కోరారు. కృష్ణాపురం జమీర్ మాట్లాడుతూ తనకు టిడిపిలో శ్రమకు తగ్గ ఫలితం రాలేదని, సిఎం జగన్, ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసిపిలో చేరానని తెలిపారు. అనంతరం జమీర్‌తో పాటు, కుమారుడు సహిన్‌షా, అన్న జమీర్, మిత్ర బృందం, తదితరులకు ఎమ్మెల్యే కండువాగప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.లక్ష్మి, ఉడుముల రామచంద్ర, మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, నాయకులు కాచర్ల అంజి, చాంద్‌బాషా, సుబాన్‌బాషా, సరితాల బాషా, అమీర్‌బాషా, వార్డు కౌన్సిలర్లు, ఇన్‌ఛార్జులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కేతిరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న జమీర్‌బాషా, తదితరులు

జిల్లాలో 405.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

జిల్లాలో పలు మండలాల్లో శనివారం రాత్రి ఒక మోస్తారు వర్షం కురిసింది. ఆదివారం జిల్లా గణాంక అధికారులు తెలిపిన వివరాల మేరకు 405.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జిల్లాలో 32 మండలాలకు గాను 20 మండలాలలో వర్షం కురిసింది. అత్యధికంగా గోరంట్లలో 56.2 మిల్లీమీటర్లు, ఆమడగూరు మండలంలో 43.4, నల్లచెరువులో 42.4, అత్యల్పంగా పరిగి మండలంలో 2.0 మిల్లీమీటర్లు మాత్రమే నమోదు అయింది. ఈ అకాల వర్షాల వల్ల ఎలాంటి ఉపయోగం లేదని రైతులు పేర్కొంటున్నారు.

తలుపులలో వైసిపికి షాక్?

మండల కన్వీనర్‌తో పాటు పలువురు రాజీనామా

ప్రజాశక్తి-తలుపుల

మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ(వైసిపి)కి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. మండల కన్వీనర్ మేడా శంకర్ ఆదివారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆయనతో పాటు ఎంపిటిసి బావాజీ, మాజీ ఎంపిటిసి మల్లినాయుడు, పెద్దన్నవారిపల్లి ఉపసర్పంచి షేక్ బాషు, రోషిరెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షులు రమణ, విశ్వనాథ్‌రెడ్డి, బాబ్‌జాన్, సూరి, మాజీ సర్పంచి సోమశేఖర్‌నాయుడు, తదితరులు వైసిపికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులను రెండు పర్యాయాలు గెలిపించుకున్నామన్నారు. అయితే ఈ మధ్యకాలంలో పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన నాయకులు, కార్యకర్తల ను విస్మరించి భూస్వాములకు పార్టీలో పెద్దపీట వేస్తున్నారని ధ్వజమెత్తారు. పార్టీలో జరుగుతున్న అవమానాలు భరించలేకనే వైసిపికి రాజీనామా చేస్తున్నామన్నారు. తమ అనుచరులతో సమావేశమై భవిష్యత్తులో ఏ పార్టీలో చేరేదీ చెబుతామని, వైసిపి అధిష్టానం పిలిచి మాట్లాడినా తమ నిర్ణయం మారదని స్పష్టం చేశారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌దే

ప్రజాశక్తి-హిందూపురం

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని వైసిపి నేత గుడ్డంపల్లి వేణురెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 13వ వార్డు సడ్లపల్లిలో నూతనంగా మంజూరైన వైఎస్ఆర్ పింఛన్లను ఆదివారం లబ్ధిదారులకు వేణురెడ్డి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజతో కలిసి పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి క్షణం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తూ పని చేస్తున్న వైసిపిని వచ్చే ఎన్నికల్లో ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సునీత వెంకటేష్‌రెడ్డి, షాజియా, నాయకులు శ్రీరామిరెడ్డి, డాక్టర్ బాషా, మహేంద్రనాథ్‌రెడ్డి, దిలీప్, వాల్మీకి శ్రీనివాసులు, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయం, సహకారంతోనే అభివృద్ధి

రైల్వే డివిజనల్‌మేనేజర్ మనీష్ అగర్వాల్

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

సమన్వయ సహకారంతోనే రైల్వే అభివృద్ధి సాధ్యమవుతుందని రైల్వే ప్రయాణికుల్లో సంతృప్తి ఉంటుందని గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం). మనీష్ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ధర్మవరం రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ధర్మవరం రైల్వే స్టేషన్లో చేపడుతున్న నిర్మాణ కార్యక్రమాలు, కార్యాలయాలు, అధికారుల పనితీరు తదితర వాటిని పరిశీలించారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి కార్యక్రమాల యొక్క ప్రగతి తీరును రైల్వే అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. రైల్వే స్టేషన్లో జరుగుతున్న నిర్మాణ పనులను రైల్వే శాఖ అభివృద్ధికి అధికారులతో పాటు సిబ్బంది కూడా తప్పనిసరిగా బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. ధర్మవరం-బెంగళూరు డబుల్ లైన్ పనులను పరిశీలించారు. భవిష్యత్తులో రైల్వే స్టేషన్లో నూతనంగా నిర్మించబోయే ఫుడ్ ఓవర్ బ్రిడ్జి, అందుకు తగిన స్థల పరిశీలన చేశారు. ధర్మవరం స్టేషన్లో అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారుల పనితీరులో కొంత నిర్లక్ష్య భావన కనపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వేలో చేపడుతున్న నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా కాంట్రాక్టర్ల పైన పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్- వెస్ట్ ఇంజనీర్ సాయికృష్ణ, ఆర్‌పిఎఫ్ సిఐ బోయ కుమార్, రైల్వే స్టేషన్ మాస్టర్ నరసింహనాయుడు, స్థానిక జిఆర్‌పి పోలీస్ అధికారులు, గుంతకల్ జంక్షన్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్లో అధికారులతో మాట్లాడుతున్న గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ మనీష్ అగర్వాల్

పుట్టపర్తిలో మద్యం దుకాణాలు నిషిద్ధం

జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ జె. రమేష్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపుల నిర్వహణకు అనుమతులు లేవని శ్రీ సత్య సాయి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ జె. రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ప్రజాశక్తికి ఆదివారం ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను వివరించారు.



ప్రశ్న : శ్రీ సత్య సాయి జిల్లాలో మద్యం షాపులు ఎన్ని ఉన్నాయి ?

జవాబు: శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 70 మద్యం షాపులకు, 11 బార్లకు అనుమతులు మంజూరు చేశాము. గతంలో వీటికి ఈ యాక్షన్ ద్వారా టెండర్లు పిలిచి లైసెన్స్‌లు మంజూరు చేసాం. మండలంలో రద్దీని బట్టి ఒక్కొక్క చోట ఒకటి, రెండు దుకాణాలకు అనుమతి మంజూరు చేసాం. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఎక్కడా బెల్ట్‌షాపుల నిర్వహణకు అనుమతి మంజూరు చేయలేదు. జిల్లాలో ఎవరైనా గొలుసు దుకాణాలు నడిపితే వారిపై చర్యలు తీసుకుంటాం.

ప్ర : కర్నాటక మద్యం అక్రమ రవాణా పై మీ అభిప్రాయం?

జ : శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని దాదాపు 200 కిలోమీటర్ల మేర కర్నాటక సరిహద్దు ప్రాంతం ఉంది. దీంతో జిల్లాలోకి కర్నాటక మద్యం సునాయాసంగా సరిహద్దులు దాటిస్తున్నారు. అలాంటి వ్యక్తుల పైన గట్టి భద్రత ఏర్పాట్లు చేసి కర్నాటక మద్యాన్ని జిల్లాలోకి ప్రవేశించకుండా అడ్డుకట్ట వేస్తున్నాం. అక్రమ మద్యాన్ని తరలిస్తున్న వారిపై కేసులు బనాయిస్తూ అదే కేసులలో పలుమార్లు పట్టుబడితే జిల్లా బహిష్కరణ చేస్తున్నాం. కర్నాటక సరిహద్దుల నుంచి జిల్లాలోకి మద్యాన్ని తరలించే వ్యక్తులను, వాహనాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి వాటికి అడ్డుకట్ట వేస్తున్నాం.

ప్ర : జిల్లాలో కల్తీ కల్లు అమ్మకాలపై మీ అభిప్రాయం?

జ: ఇటీవల జిల్లాలోని పెనుగొండ, హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు తదితర ప్రాంతాలలో కల్లు దుకాణాలపై దాడులు నిర్వహించి వాటి నాణ్యతను పరిశీలించాం. కల్తీ కల్లు అమ్మే వ్యక్తులపైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే ఎలాంటి వ్యక్తులు నైనా ఉపేక్షించేది లేదు. అలాంటి కల్లు దుకాణాలను సీజ్ చేస్తున్నాం. వారి లైసెన్సులను సైతం రద్దు చేస్తున్నాం. పెనుగొండ, రొద్దం మండలాలలో ఇటీవల కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురైన ఘటనపై దానికి కారణమైన దుకాణాలపై చర్యలు తీసుకున్నాం.

ప్ర : జిల్లాలో కల్లు దుకాణాలు ఎన్ని ఉన్నాయి, కల్తీకల్లు అరికట్టేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

జ : శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా కల్లు దుకాణాలను సొసైటీల ద్వారా నిర్వహిస్తున్నారు. మరికొన్ని ఎక్సైజ్ శాఖ నుండి పర్మిషన్లు పొంది నడుపుకుంటున్నారు. అలాంటివి జిల్లా వ్యాప్తంగా 200కు పైగా ఉన్నాయి. కల్తీ కల్లు అమ్మకుండా ఎప్పటికప్పుడు కల్లు దుకాణాలపై దాడులు నిర్వహిస్తున్నాం. కల్తీకల్లు విక్రయిస్తున్నట్లు నిరూపణ అయితే అలాంటి దుకాణాల లైసెన్స్ ను రద్దుచేసి దుకాణాన్ని సీజ్ చేస్తాం. అంతేకాక కల్లులోకి ఎక్కువ మోతాదులో చాక్రిన్, ఇతర మత్తు పదార్థాలు కల్తీ చేస్తే వాటి నాణ్యత పరిశీలించి చర్యలు తీసుకుంటాం.



జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ జె. రమేష్

రాష్ట్రంలో కక్ష సాధింపు పాలన

ప్రజాశక్తి-గోరంట్ల

రాష్ట్రంలో సిఎం జగన్ కక్ష సాధింపు పాలన చేస్తూ అభివృద్ధిని గాలికి వదిలేశారని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి విమర్శించారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆదివారం టిడిపి ఆధ్వర్యంలో స్థానిక స్టేట్ బ్యాంక్ సమీపంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబు 14 ఏళ్లు సిఎంగా ఉన్నా ఏనాడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు. కేవలం రాష్ట్రాభివృద్ధి, పరిశ్రమలు రావడానికి ఎంతో కృషి చేశారన్నారు. టిడిపి హయాంలో పెనుకొండకు కియా ఫ్యాక్టరీ రావడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. జగన్ అధికారం చేపట్టిన రోజు నుంచి ఏ ఒక్కరూ పెట్టుబడులు పెట్టడానికి రావడంలేదన్నారు. చంద్రబాబు ఏనాడూ అవినీతికి పాల్పడలేదని, కేవలం ఆరోపణలతో అరెస్టు చేసి జైల్లో పెట్టడం సరైంది కాదన్నా రు. ఇకనైనా చంద్రబాబుపై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో మండల కన్వీనర్ శేఖర్, పార్లమెంటు కార్యదర్శి నరసింహులు, జిల్లా కార్యదర్శి వేణు, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, నరసింహులు, గంగాధరప్ప, వెంకటరాముడు, కృష్ణమూర్తి, నీలకంఠారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజారెడ్డి రాజ్యాంగం పోవాలి : గుండుమల

మడకశిర : రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోవాలి.. అంబేద్కర్ రాజ్యాంగం రావాలని కోరుతూ నియోజ కవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాల్గవ రోజు కొనసాగాయి. ఆదివారం గుండుమలతో పాటు టిడిపి శ్రేణులు వినూత్నంగా కళ్లకు నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన తెలిపారు. గుండుమల మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు, టిడిపి శ్రేణులపై దమనకాండ, జగన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా దీక్షలు చేపట్టామన్నారు. ప్రభుత్వాసుపత్రి ముందు అమరాపురం మండల టిడిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రాష్ట్ర కార్య దర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతు చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా రిమాండ్ నుంచి బయటకు వస్తారని నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని సూచించారు. దీక్షకు సిపిఎం, సిపిఐ, రైతు, జైభీమ్ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. దీక్షలో అమరాపురం మండల కన్వీనర్ గణేష్, నరసింహమూర్తి, రామిరెడ్డి, కృష్ణమూర్తి, మల్లికార్జున, కృష్ణమూర్తి, జయకుమార్, శివరుద్రప్ప, దాదు, పట్టణ, అమరాపురం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

'పల్లె' ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన

ఓబుళదేవరచెరువు : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఒడి చెరువులో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు వినూత్నరీతిలో అర్ధనగ్న ప్రదర్శన, సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమాలకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మద్దతు ప్రకటించారు. పల్లె మాట్లాడుతూ సైకో జగన్ కుట్రలు పన్ని చంద్రబాబును కేసుల్లో ఇరికించి ప్రజల్లో విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఎన్ని కుతంత్రాలు చేసినా చంద్రబాబుని ప్రజల నుంచి దూరం చేయలేరన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపికి ప్రజలే పట్టం కట్టి వైసిపికి సమాధి కడతారని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, పిట్ట ఓబుల్‌రెడ్డి, బూదిలి ఓబుల్‌రెడ్డి, నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు షేక్‌నిజాం, ఆర్‌ఎంపి జాకీర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజనేయులు, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి అంజనప్ప, మండల ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మండోజి ఆరిఫ్‌ఖాన్, పొగాకు షబ్బీర్, గండికోట ఇర్షాద్, మండ్యం చాంద్‌బాషా, కంచి సురేష్, పొగాకు శాన్వాజ్, గంగాద్రి, కొండే ఈశ్వరయ్య, గంగాధర్, జయచంద్రారెడ్డి, సర్పంచి శంకర్ రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.





గోరంట్లలో దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న బికె పార్థసారథి, ఒడి చెరువులో అర్ధనగ్న ప్రదర్శనలో పాల్గొన్న పల్లె, నాయకులు

కనగానపల్లి : ఏ ప్రాంతంలో చూసిని చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేష్ పేర్కొన్నారు. రాజంపేటలో చంద్రబాబుకు మద్దతుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారున. ఆయన వెంట తూముచర్ల మాజీ సర్పంచ్ బంగి మల్లేష్ ఉన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా జర్మనీలో ర్యాలీ


చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నగరంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మండల కన్వీనర్ యాతం పోతలయ్య పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.

సైకో పాలనపై ప్రజల్లో విసుగు : పరిటాల శ్రీరామ్

ధర్మవరం టౌన్ : సైకో జగన్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు విసుగుచెందారని, రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పట్టణం లోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరుకు న్నాయి. దీక్షలో నాయకులు కమతం కాటమయ్య, మహేష్ చౌదరి, కుణుతూరు వేణుగోపాల్‌రెడ్డి, కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, విజయసారథి, సర్పంచి ముత్యాలప్పనాయుడు, చిగిచెర్ల రాఘవరెడ్డి, గొట్లూరు శివయ్య, అనిల్‌గౌడ్ తదితరులు కూర్చోగా పరిటాల శ్రీరామ్ మద్దతు పలికారు. శ్రీరామ్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో చంద్ర బాబు ఎలాంటి అవినీతి చేయలేదని, ఎంతోమందికి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించారన్నారు. చంద్రబాబు విడుదలయ్యేంత వరకూ పోరాటాలు ఆపేదిలేదన్నారు. దీక్షలో మేకల రామాంజినేయులు, ఫణికుమార్, గొట్లూరు శ్రీనివాసులు, నిమ్మలకుంట దళవాయి కుళ్లాయప్ప, ముచ్చు రామిక్రిష్ణ, అడ్డ మహేష్, అంబటి సనత్, పోతుకుంట రవి, చిత్రా నారాయణస్వామి, బొట్టు కృష్ణ, వరదరాజులు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో బీహార్ తరహాలో వైసిపి ప్రభుత్వం ఆటవికపాలన సాగిస్తోందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు ద్వారా సిఎం జగన్ శాడిజం మరోమారు బయట పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీతో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కమతం కాటమయ్య, చింతలపల్లి మహేశ్ చౌదరి, కునుతూరు వేణుగోపాల్, పోతుకుంట లక్ష్మన్న, ఫణికుమార్, పురుషోత్తంగౌడ్, చింతపులుసు పెద్దన్న, పరిసే సుధాకర్, గొట్లూరు శివయ్య, గొట్లూరు అనిల్, నాగూర్‌హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, కేశగాళ్ల శీన, కొత్తపేట ఆది, అడ్డా మహేశ్, బిల్లే శీన, తోట నారాయణస్వామి, గడ్డం కుళ్లాయప్ప, రమణ, గంగాధర్, రామకృష్ణ, చెలిమి శివరాం, తెలుగు మహిళలు సాహెబీ, ముతుకూరు బీబీ, పాల్గొన్నారు.

కదిరి టౌన్ : చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ స్థానిక టవర్ క్లాక్ వద్ద నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : చంద్రబాబు జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రమేష్‌బాబు, తుమ్మల మనోహర్, సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు, కొండేటి ప్రసాద్, మహబూబ్‌పీరా, కృష్ణమూర్తి, సూరి, తిరుపాల్, మోహన్, రంగనాయకులు, లక్ష్మేనాయక్, రామయ్య, చంద్ర, ఉత్తమనాయుడు, పుల్లప్ప, చంద్ర, అబ్దుల్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.





మడకశిరలో కళ్లకు నల్లరిబ్బన్ ధరించి దీక్షలో పాల్గొన్న గుండుమల, ధర్మవరంలో శిబిరంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : సవితమ్మ

పెనుకొండ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. 'మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం' నినాదంతో ఆదివారం ఆమె పట్టణంలోని తన కార్యాలయం వద్ద ప్రజలకు వినాయకుని మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా. ప్రతాప్, ట్రస్ట్ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, నాయకులు త్రివేంద్ర, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వినాయకుని మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న సవితమ్మ

జిల్లా హాకీసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ధర్మవరం టౌన్ : స్థానిక ఎన్‌జిఒ హోంలో ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో హాకీ ఎపి పరిశీలకులు ఎస్.అనిల్‌కుమార్, ఎన్నికల అధికారి నరేష్‌కుమార్ సమక్షంలో హాకీ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బివి.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా బి.గౌరీప్రసాద్, ఉడుముల రామచంద్ర, మహమ్మద్ అస్లాం, ప్రధాన కార్యదర్శిగా బి.సూర్యప్రకాష్, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.అరవింద్‌గౌడ్, జె.చంద్రశేఖర్, కోశాధికారిగా జి.అంజన్న, ఈసి సభ్యులుగా మారుతికుమార్, రహమత్‌బీ, ఇర్షాద్‌లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో హాకీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

బస్టాండ్ స్థలాలు, దుకాణాలపై అవగాహన

ధర్మవరం టౌన్ : బత్తలపల్లి బస్టాండ్‌లో ఖాళీగా ఉన్న స్థలాల్లో వివిధ వ్యాపారాల నిమిత్తం బాడుగకు, వివిధ ప్రయోజనాలపై ఈ నెల 20వ తేదీ ధర్మవరం డిపో మేనేజర్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మేనేజర్ మోతిలాల్‌నాయక్ తెలిపారు. బత్తలపల్లి బస్టాండ్‌లో 15 ఏళ్ల పాటు టెండర్ ద్వారా బాడుగకు ఇవ్వడానికి ఆర్టీసీ సంస్థ శ్రీకారం చుట్టిందన్నారు. పెట్రోల్ బంకు, ఫంక్షన్ హాల్, కాలేజీ లేదా స్కూలు, రెస్టారెంట్ లాంటి వ్యాపారాలకు అనుకూలమన్నారు. ఔత్సాహికులు టెండర్ ఫారాలను 27వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల లోపు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్- కడప కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండర్ బాక్సులు వేయాలన్నారు.

వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

చెన్నేకొత్తపల్లి : చెన్నేకొత్తపల్లి సమీపంలోని కోన క్రాస్ సమీపంలో బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత(2 గంటల సమయంలో) గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. మృతుడికి మతిస్థిమితం లేదని, ఎవరితో మాట్లాడేవాడు కాదని, రోడ్డుపై భిక్షాటన చేసుకుంటూ డాబాల నిర్వాహకులు పెడితే తినేవాడని, వయస్సు 40-45 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. ఆకుపచ్చ రంగు ఉలన్ స్వెట్టర్, నీలం రంగు జీన్స్ ప్యాంటు ధరించి తెలుపు రంగు ధరించి ఉన్నాడు. చెన్నేకొత్తపల్లి విఆర్ఒ లోకేష్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.



రాహుల్ గాంధీతో సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి

సిడబ్ల్యుసి సమావేశానికి రఘువీరా

మడకశిర : హైదరాబాద్‌లో జరుగు తున్న సిడబ్ల్యుసి సమావేశా నికి మాజీమంత్రి, ప్రస్తుత సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా రాహుల్‌గాంధీతో సమావేశమ య్యారు.

నేడు 'స్పందన' రద్దు

పుట్టపర్తి రూరల్ : వినాయక చవితి పర్వదినం సందర్భంగా సోమవారం(నేడు) జిల్లా పోలీస్ ప్రధాన కార్యా లయంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని, ప్రజలు గమనించాలని ఎస్పీ మాధవ్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

మరవపల్లిలో పంటకోత ప్రయోగం

మడకశిర : మండల పరిధిలోని చందకచెర్ల పంచాయతీ మరవపల్లి గ్రామంలో ఆది వారం మొక్కజొన్న పంటలో పంట కోత ప్రయో గం నిర్వహించినట్లు ఎఒ తిమ్మప్ప తెలిపారు. రైతు లక్ష్మమ్మ 1.84 ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంటలో పంట కోత ప్రయోగం చేపట్టామని, ఇందులో 20 చదరపు మీటర్లకు గానూ 14 కిలోల మొక్కజొన్న విత్తనం వచ్చిందన్నారు. ఎఒ వెంట ఎఇఒ షిఫా కౌసర్, రైతు భరోసా కేంద్రం ఇన్‌ఛార్జి పల్లపు రాజేష్‌బాబు, రైతులు ఉన్నారు.

డికె బాబుకి పలువురి పరామర్శ

తలుపుల : మండల వైసిపి సేవా దళ్ జోనల్ ఇన్‌ఛార్జి డికె బాబు నివాసంలో ఎస్‌సిఇ ఆర్‌టి డైరెక్టర్ ప్రతాపరెడ్డి సమక్షంలో కడప డిఇఒ రాఘవరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటనాథరెడ్డి, శివ శంకర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, పవన్‌కుమార్, లక్కసము ద్రం సర్పంచి సుదర్శన్‌రెడ్డి పలువురు డికె బాబుని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు డికె బాబు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

పఠాన్ బాబాద్దీన్‌ఖాన్‌కు 'గురుస్పందన' పురస్కారం

గోరంట్ల రూరల్ : విద్యావ్యవస్థలో తను చేసిన విశేషసేవకు గుర్తింపుగా మండల పరిధిలోని బత్తలపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పఠాన్ బాబాద్దీన్‌ఖాన్‌కు స్పందన ఇదా ఇంటర్నేషన ల్ ఫౌండేషన్ వారి విశిష్టమైన 'గురు స్పందన' పురస్కారం దక్కింది. ఈ మేరకు ఆదివారం అనంతపురం నగరంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల నుంచి ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శామ్యూల్‌రెడ్డి పురస్కారాలు ప్రదానం చేశారు. సన్మాన గ్రహీత పఠాన్‌బాబాద్దీన్‌ఖాన్ మాట్లాడుతూ ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

హిందూపురం : స్పందన ఇద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల నుంచి దాదాపు వంద మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి ఆదివారం అనంతపురంలో ప్రదానం చేశారు. ఇందులో భాగంగా రూరల్ మండల పరిధిలోని రాచపల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు నాగరాజును ఎంపిక చేసి అవార్డు అందజేశారు. అవార్డు గ్రహీత నాగరాజును తోటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

గణేష్ ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి- పుట్టపర్తిరూరల్

గణేష్ ఉత్సవాలకు అనుమతి తప్పని సరి అని ఆర్‌డిఒ కెవిస్ భాగ్యరేఖ స్పష్టం చేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఆదివారం పుట్టపర్తి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఆర్‌డిఒ అధ్యక్షతన కమిటీ సభ్యులతో శాంతి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఇందులో పుట్టపర్తి తహశీల్దార్ కె.నవీన్‌కుమార్, పుట్టపర్తి అర్బన్ సిఐ కొండారెడ్డి, రూరల్ ఎస్ఐ దాదాపీర్ పాల్గొన్నారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలన్నారు. ఐదుగురు సభ్యులుగా ఏర్పడి వారి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలన్నారు. ప్రయివేటు స్థలమైతే అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకో వాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతి తీసుకోవడంతో పాటు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు నిమజ్జనం చేసే తేదీ, వాహనం, ప్రదేశం వివరాలు అందజేయాలన్నారు. కులాలు, మతాలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే నినాదాలు చేయరాదని, మండపాల దగ్గర ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే మైకులు వాడాలన్నారు. నిబంధనలు అతిక్రమించరాదన్నారు. అవాంఛనీయ సంఘట నలకు తావివ్వకూడదని హెచ్చరించారు.



కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ భాగ్యరేఖ

సామాజిక స్పృహ అవసరం

ప్రజాశక్తి-పెనుకొండ

సమాజంలో మనం చేసే వృత్తితో పాటు సామాజిక స్పృహ అవసరమని బహుజన చైతన్య వేదిక వ్యవస్థా పక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం శివరామకృష్ణ అధ్యక్షతన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సన్మాన సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిప్యూటీ తహశీల్దార్ దర్బార్ వలి, తెలుగు లెక్చరర్ దేవిశెట్టి రామన్న, యుటి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, జన విజ్ఞాన వేదిక జోనల్ నాయకులు ఎంకె నబి, డివిఎంసి మెంబర్ వెంకటేష్, జూనియర్ అధ్యాపకులు మూర్తి, ఆల్ కౌసర్ సేవా సంస్థ అధ్యక్షులు అహ్మద్‌హుస్సేన్ హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి, విద్య ప్రాధాన్యత, ఉత్తమ ఉపాధ్యాయుల గురించి వివరించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కె.క్రిష్టప్ప, జి.రమేష్, ఎం.ప్రభాకర్‌లను దుశ్శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక సభ్యులు రవికుమార్, సూర్యనారాయణ, నరసింహా, మారుతి, కౌన్సిలర్ శేషాద్రి, ఎంఇఎఫ్ నాయకులు శ్రీనివాసులు, ఈశ్వర్, గోవిందు, హనుమంతు, ఉపాధ్యాయులు ఓబులేసు, నాగరాజు, రాము, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న శివరామకృష్ణ

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-మడకశిర

నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు తెలిపారు. మండల పరిధిలోని సి.కొడిగేపల్లి, ఉప్పిడిపల్లి, ఆర్.అనంతపురం గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఆదివారం ఆయన గ్రామస్తులతో చర్చించారు. కొడిగేపల్లిలో తాగునీటి సమస్య ను ఈయన దృష్టికి తీసుకురాగా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తమకు ఇళ్లు మంజూరయ్యాయని నిర్మించుకోవడానికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఉప్పిడిపల్లిలో నెల రోజుల నుంచి తాగునీటి సమస్య నెలకొందని వివరించగా సర్పంచితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామనని హామీ ఇచ్చారు. ఆర్.అనంతపురం సచివాలయ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 20 లక్షలను ఏ కార్యక్రమాలకు ఖర్చు పెట్టారని గ్రామస్తులతో చర్చించారు. ఆయనతో పాటు పబ్లిసిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటరంగారెడ్డి, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



గ్రామస్తులతో చర్చిస్తున్న వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు

వైసిపి మండల కన్వీనర్‌గా గజ్జల రవీంద్రారెడ్డి

గాండ్లపెంట : వైసిపి మండల కన్వీనర్‌గా గజ్జల రవీంద్రారెడ్డిని నియమించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసినందుకు గుర్తించి తనను మండల కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఆయన ఆదివారం విలేకరు ల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడి పని చేశానన్నారు. గతంలో బూత్ కన్వీనర్‌గా అవకాశం కల్పించారని, ఇప్పుడు మండల కన్వీనర్‌గా నియమించాలరని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



తలుపుల మండల కన్వీనర్‌గా డాక్టర్ ఫయాజ అహ్మద్

తలుపుల : మండల వైసిపి నూతన కన్వీనర్‌గా డాక్టర్ ఫయాజ్ అహ్మద్‌ను ఆదివారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి నియమించారు. దీంతో వైసిపి సేవాదళ్ జోనల్ ఇన్‌ఛార్జి డికె బాబు నివాసంలో కేక్ కట్ చేసి ఫయాజ్ అహ్మద్‌కు పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభు, రమేష్, మౌలా, సుబహాన్, శ్రీనివాసులు, ఇస్మాయిల్, హరి, గంగాధర్, అన్వర్, చంద్ర, బాషా, నారాయణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు శ్రీరాములు, నారాయణస్వామి, మాబువలి, బాషా, తదితరులు డాక్టర్ ఫయాజ్ అహ్మద్‌ను కలిసి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ

29న మహాధర్నా

హిందూపురం : ఈ నెల 29వ తేదీ విజయవాడలో చేపట్టనున్న మహాధర్నాలో కెవిపిఎస్ నాయకులు, దళితులు, కమ్యూనిస్టులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఆదివారం ఈ విషయంపై సమావేశం నిర్వహించారు. రమణ మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ అమలు చేయాలని, డప్పు కళాకారుల పింఛన్ రూ. 5 వేలకు పెంచి నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో వెంటనే రోడ్లు, మురుగుకాలువలతో పాటు కమ్యూనిటీ భవనం నిర్మాణం చేపట్టాలన్నారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ, టౌన్ నాయకులు రామంజప్ప, రమణ, ప్రభాకర్, రాజప్ప, పాల్గొన్నారు.

గుండె వైద్యశిబిరానికి విశేష స్పందన

ధర్మవరం టౌన్ : ఉచిత గుండె వైద్య శిబిరం పేదలకు ఎంతో ఊరటనిచ్చిందని అనంతపురం కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగమోహన్, వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, దేవీ నర్సింగ్ హోం ఎండి డాక్టర్ పద్మ, కాకతీయ పాఠశాల ఫౌండర్ రామిరెడ్డి తెలిపారు. కాకతీయ విద్యానికేతన్‌లో ఆదివారం ఆత్మీయ ట్రస్ట్ ఛైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం లోని మార్క్ సూపర్ స్పెషాలిటీ హార్ట్ కేర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించగా మంచి స్పందన వచ్చింది. వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథులు ప్రారంభించి ఆత్మీయ ట్రస్ట్ సేవలను కొనియాడారు. శిబిరంలో 148 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో కాకతీయ పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు సూర్యప్రకాష్‌రెడ్డి, పద్మ, ఆత్మీయ ట్రస్ట్ సభ్యులు హిదయతుల్లా, రామకృష్ణనాయక్, ఆంజనేయులు, రామాంజనేయులు, సంజయ్, మార్క్ ఆసుపత్రి డాక్టర్లు అమర్‌మహేష్, నాగరాజు, మేనేజర్ వెంకటేష్ పాల్గొన్నారు.